


## ఛలో సెక్రటెరియేట్‌ను విజయవంతం చేయాలి

**కొడంగల్,ఫిబ్రవరి 18ప్రభాతవార్త** ఈనెల 20న మంగళవారం నిర్వహించనున్న ఛలో సెక్రటెరియేట్‌ను విజయవంతం చేయాలని దూప దీప,నైవేద్య అర్చక సంఘం(డీడీఎన్‌ఎస్) జిల్లా అద్యక్షులు లోకూర్తి జయతీర్థాచారీ పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలోఆయన విలేకరులతో మాట్లాడుతు గత 14 ఏళ్ళ క్రితం నాటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆలయాల్లో నిత్య దూప దీప,నైవేద్యాలు అందించాలని సామాన్యమైన గౌరవ వేతనంతోపథకాన్ని ప్రారంబించారని గుర్తు చేశారు.ప్రస్తుతం అర్చకులకు రూ.10వేల గౌరవ వేతనం అందిస్తున్నారని,ఇందులో రూ.4వేలు ఊప దీప,నైవేద్యాల కొరకు మిగిలిన రూ.6వేలు అర్చకులకు వేతనంగా అందిస్తున్నారని అన్నారు.అర్చకులకు వేతనాలు అందించడంలో జాప్యం జరుగుతుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.డీడీఎన్‌ఎస్ అర్చకులకు కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని,కొత్తగా నియామకమైన అర్చకులతో పాటు పాత అర్చకులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు.ఈ సందర్బంగా మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలకు వినతిపత్రాలు అందించడం జరుగుతుందన్నారు.

## కండక్టర్‌పై దాడి కేసు నమోదు : ఎస్ఐ

**పెద్దేముల్, పిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఆర్‌టిసి కండక్టర్‌పై దాడి చేసినందుకు కేసునమోదు చేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ జిల్లా దోమ మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన బుసని నాగయ్య ఆర్‌టిసి కండక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం తన డ్యూటిలో భాగంగా హైదరాబాద్ నుంచి తాండూరుకు వస్తున్న బస్సులో మెహదిపట్నం వద్దపెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీబాయి అనే ప్రయాణికురాలు తన ఏడెళ్ళ కుమారునితో బస్సు ఎక్కింది.లక్ష్మీబాయిని టికెట్ తీసుకోమనగా ఆమె మంబాపూర్ వరకు ఫ్రీ టికెట్టు తీసుకుంది. ఆమె కుమారుడి టికెట్ తీసుకోమనగా ఆమె తీసుకోనని కండక్టర్‌తో గొడవ పడింది. బస్సు తిరుగు ప్రయాణంలో సాయంత్రం సమయంలో మన్ సాన్ పల్లి గేటు వద్ద ఆగగా లక్ష్మీబాయి భర్త అయినటువంటి పాతలావత్ శ్రీనివాస్ అనే వ్యక్తి బస్సు దగ్గరకు వచ్చి కండక్టర్ నాగయ్య విధులకు ఆటంకం కలిగించి చెంపపై కొట్టినాడు, అడ్డు కోవడానికి వచ్చిన డ్రైవర్ వెంకటయ్యను నానా బూతులు తిట్టినాడు. ఈ విషయమై కండక్టర్ నాగయ్య పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసిన మజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునితారెడ్డి

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

### స్పీకర్‌ను కలిసిన పట్నం దంపతులు

**చేవెళ్ళ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సూచించారు. ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో మజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీతారెడ్డి దంపతులు మర్యాద పూర్వకంగా కలిసారు.పూల బొకేతో శాలువాతో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి పాటుపడాలన్నారు. జిల్లాలోని సమస్యలను పరిష్కరించేందుకు సలహాలు సూచనలు చేయాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలన్నారు.కాంగ్రెస్ పార్టీని మరింతంగా పటిష్టం చేసేందుకు ప్రతి ఒక్కరిని కలుపుకుని పోవాలన్నారు.

## ప్రభుత్వభూమిలో అక్రమ కట్టడాల కూల్చీవేత



కాచవానిసింగారంలోని ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ప్రభుత్వభూమి ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని ఘట్‌కేసర్ గిర్దావర్ సాయిరాం హెచ్చరించారు. ఘట్‌కేసర్ మండలం కాచవానిసింగారం గ్రామసర్వేనంబర్ 66లోని ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చీవేశారు. రాత్రిపూట అక్రమంగా కట్టడాలు చేస్తున్నారనే సమాచారంతో ఆదివారం ఘట్‌కేసర్ గిర్దావర్ సాయిరాం ఆధ్వర్యంలో సిబ్బంది వెళ్లి జేసీబీతో నిర్మాణాలను కూల్చీవేశారు. ప్రభుత్వ భూమిలో నిర్మించిన గది, 3 బేస్‌మెంట్ వరకు నిర్మిస్తున్న కట్టడాలను తొలగించారు. ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణాలు చేసే వారిపై తగిన చర్యలు తీసుకుం టామని ఎవరూ కూడా సర్కారు స్థలం ఆక్రమించడానికి ప్రయత్నిం చకూడదని గిర్దావర్ స్పష్టం చేశారు. రెవెన్యూ క్షేత్రస్థాయి సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, విఠల్, కృష్ణ, ఉపేందర్, సందీప్‌లు కూల్చీవేతల్లో పాల్గొన్నారు.

## ఓయూ ఏసీపీ జగన్‌కు గోవర్ధన్ సన్మానం



ఏసీపీ జగన్‌ను సన్మానిస్తున్న గోవర్ధన్ తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం కొర్రెములకు చెందిన ఏసీపీ గ్యార జగన్ ఉస్మానియా యూనివర్సిటీ ఏసీపీగా బాధ్యతలు చేపట్టడంతో గ్యార గోవర్ధన్ సన్మానించారు. కొర్రెముల గ్రామానికి చెందిన గ్యార జగన్ పోలీసుశాఖలో ఎస్ఐ స్థాయి నుంచి వివిధ హోదాలో పని చేస్తూ ఓయూ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కొర్రెములకు చెందిన జూనియర్ న్యాయవాది గ్యార గోవర్ధన్, బీఎస్పీ నాయకులు బాలకృష్ణ, సుక్కాదా నందు, పీఎంసీ బీఆర్ఎస్ నాయకులు బొట్ల విజయ్‌కుమార్‌లు ఏసీపీని కలిసి పూల దండ వేసి శాలువాతో సన్మానించారు. యువత మాదకద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి చెడుదారులపై వెళ్లకుండా అవగాహన కల్పించాలని ఆయన సూచించినట్లు వారు తెలిపారు.

## నేడు ఎన్ఎఫ్‌సీనగర్‌లో శివాజీ జయంతి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో సోమవారం ఉదయం 8:30 గంటలకు వీర శివాజీ జయంతిని నిర్వహిస్తున్నట్లు శ్రీవీర శివాజీ విగ్రహ ఏర్పాటు వ్యవస్థాపక కమిటీ తెలిపింది. విదేశీయుల నిరంకుశ పాలన నుంచి భారతజాతిని రక్షించి అఖండ భారత రాజ్య స్థాపన కోసం అలుపెరుగని పోరు చేసిన శివాజీ జయంతిని ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో నిర్వహిస్తున్నామని హిందువులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ కోరింది.

# నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

## బోర్డులకే పరిమితం.. నెరవేరని లక్ష్యం
## ఆచరణలోకి తేవాలని క్రీడాకారుల మొర

**నందిగామ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

నందిగామ మండలంలోని ఆయా గ్రామపంచాయతీలో ప్రజాధనంతో నిర్మించిన తెలంగాణ క్రీడాప్రాంగణాలు పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందనంగా తయారైయాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ఆటల్లో ప్రోత్సహించేందుకు గాను గ్రామపంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పటు చేసింది. క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశంలో క్రీడా సామగ్రిసైత క్రీడా ప్రాంగణాలకు సరఫరా చేసింది. ప్రస్తుతం గ్రామాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పూర్తి స్థాయిలో ఆచరణలో కార్యరూపం దాల్చకపోవడంతో దేనికి పనికిరాకుండా నిరుపయోగంగా మారాయి.

**హడావుడిగా నిర్మించి గాలికి వదిలేశారు..**

మండలంలో 2023 సెప్టెంబర్ మాసంలో శాసనసభ ఎన్నికల ముందు హడావుడిగా నిర్మించిన క్రీడా ప్రాంగణాలను ప్రారంభించారు. నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేయకపోవడంతో గత ఆరు నెలలుగా క్రీడా పరికరాలు ఉపయోగంలోకి రాలేదు. క్రీడా సామగ్రి కిట్లు వాలీబాల్ నెట్లు క్రికెట్ కిట్లు వ్యాయామం చేసే పరికరాలు డంబుల్స్ వంటి సామాగ్రి అందజేసిన వాటిని ఎంపిడివో కార్యాలయంలకు గ్రామపంచాయతీలకే పరిమితం అయ్యాయి.

**ఆచరణలో కార్యరూపం దాల్చలేదు**

ఊరికి దూరంగా పాఠశాలలకు దూరంగా ఏర్పాటు చేయడంతో యువకులు విద్యార్థులు వెళ్లడం లేదని విమర్శలు వినిపిస్తున్నా యి. చాకలిదని గుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలో 10శాతం భూమిలో డూప్స్ గార్డెన్లో ఏరా ్పటుచేసిన క్రీడాప్రాం గణంలో ప్రహరీ గోడకు అమర్చిన దొంగల పాలయ్యాయి. తండాకు దూరంగా ఏర్పాటు చేయండంతో నిఘా కరువై పర్య వేక్షణ లోపించి లక్షలు వెచ్చించి నిర్మించిన నిర్మా ణ ధ్వంసం చేసి మరీ ఇనుప రాడ్లు ఎత్తుకెళ్లారు. క్రీడా ప్రాంగణంలో పిచ్చి మొక్కలుతో నిండి విషపురుగు లకు నిలయంగా మారింది. మంచి క్రీడాకారులను తయారు చేయాలన్న సంకల్పంతో ఏర్పా చేసిన ప్రభు త్వం ప్రత్యేక చొరవ చూపి మరునపడిన క్రీడా ప్రాం గణాలను ఆచరణలోకి తీసుకురావాలని గ్రామీణ క్రీడాకారులు కోరుతున్నారు.




నందిగామంలో బోర్డులకే పరిమితమైన తెలంగాణ క్రీడా ప్రాంగణం



డూప్స్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం ప్రహరీ ధ్వంసం చేసిన దృశ్యం

# చేవెళ్ల లోకసభ కాంగ్రెస్ అభ్యర్థిగా పట్నం సునీతారెడ్డి..

**చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరేందుకు సిఎం రేవంత్‌రెడ్డి వ్యూహం**

**చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా ఎంపి రంజీత్‌రెడ్డి పోటీకి వెనుకంజ**

**మంచికి మారు పేరైన జడ్పీ చైర్మన్ సునీతారెడ్డికి పార్టీలకు అతీతంగా మద్దతు**

**చేవెళ్ళ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

చేవెళ్ల లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్నం సునితారెడ్డి దాదాపు ఖరారైందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యూహం ఫలించింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని తీరుగులేని శక్తిగా మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ బలమైన నేతలను అపరేషన్స్ అకర్స్‌తో అకర్షిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పార్టీని పటిష్టం చేసేందుకు తగిన ప్రణాళికలను రూపోందించి అమలు చేస్తుంది. బిఆర్ఎస్‌లో గుర్తింపు దక్కని బలమైన నేతలకు కాంగ్రెస్ పార్టీ గాలం వేసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కు చేందిన బలమైన నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే తీగల క్రిష్ణారెడ్డి, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మంచి పట్టున్న నేత వికారాబాద్ జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునితారెడ్డి, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ అనితారెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందే పట్నం మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి తాండూరు నుండి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. ఈ విషయం మాజీ సిఎం కెసిఆర్‌కు తెలియడంతో మహేందర్‌రెడ్డికి ఉన్నఫలంగా మంత్రి పదవి కట్టబెట్టడంతో కాంగ్రెస్ పార్టీలో చేరడంను విరమించుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు సిఎం రేవంత్‌రెడ్డికి టచ్‌లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకోనున్నారు. వికారాబాద్ జడ్పీ చైర్మన్ పట్నం సునితారెడ్డి బిఆర్ఎస్‌ను విడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో జిల్లాలోని రాజకీయ సమీకణాలు పూర్తిగా మారాయి. గతంలో మాజీ సిఎం కెసిఆర్ పవర్ పాలిటిక్స్‌ను ప్రయోగించి బిఆర్ఎస్‌ను బలోపేతనం చేసుకున్న తీరును తలదన్నే విధంగా సిఎం రేవంత్‌రెడ్డి కూడ పవర్ పాలిటిక్స్‌ను ప్రయోగిస్తున్నారు.పట్నం మహేందర్‌రెడ్డి కుటంబం కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకోవడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నార్థకంగా మారనుంది.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సుపరిచితురాలు మంచికి మారుపేరుగా నిలిచిన పట్నం సునితారెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా టికెట్ దాదాపు ఖరారు కావడంతో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు మద్దతు పలుకుతున్నారు. పార్టీలకు అతీతంగా పట్నం సునీతారెడ్డికి మద్దతు పలుకేందుకు వారి ఇంటికి నాయకులు క్యూ కట్టడం అమె మంచితనం స్పష్టంగా తెలుస్తుంది. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా సునితారెడ్డిని తట్టుకోవడం చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డికి కూడ కష్టంగా మారింది. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేసేందుకు ఎంపి రంజీత్‌రెడ్డి సైతం ఆసక్తిని చూపడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎదిఎమైనా సిఎం రేవంత్‌రెడ్డి వ్యూహం ఫలించింది.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బిఆర్ ఎస్ కనుమరుగుకావడం ఖాయమని ఆ పార్టీకి చెందిన నేతలే స్పష్టం చేస్తున్నారు.

చేవెళ్ల ఎంపిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా పది సంవత్సరాలు చేసిన వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునితామహేందర్‌రెడ్డి ఏ పార్టీ నుండి పోటి చేసిన గెలువడం ఖామని గ్రహించిన అధికార కాంగ్రెస్ పార్టీ ముందుగా గ్రహించి పార్టీలోకి అహ్వానించారని కూడ పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.పట్నం సునీతారెడ్డికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలున్నాయని, అన్ని రాజకీయ పార్టీల నాయ కులు కూడ పట్నం సునీతారెడ్డికి మద్దతును ప్రకటిం చారు.

# ఘనంగా శ్రీసాయిబాబాకు పూజలు

## వైభవంగా 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



**శామీర్‌పేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

శామీర్‌పేట సమీపంలోని శ్రీసాయిముక్తిధామంలో (శ్రీసాయిబాబా ఆలయం) 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగాయి. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు శ్రీసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, భజ నలు, హారతి, అభిషేకం, అర్చనలు పూజా కార్యక్రమాలు ఘనంగ నిర్వ హించారు. శ్రీసాయిబాబా ఆలయ 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగ నగరంలోని పలు ప్రాంతాల నుంచి అదే విధంగ శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల నుంచి తూంకుంట మున్సిపాల్టీ నుంచి వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీసాయిబాబా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. యజ్ఞీకులు బ్ర.శ్రీ.వే.ప్రతిష్టాచార్య అర్వపల్లి కామేశ్వరశాస్త్రి ఆధ్వర్యంలో వేదపండితులతో పూజా కార్యక్రమాల జరిగాయి. ఆదివారం 5గంటల నుంచి పూజలు ఆరంభమైనాయి. గోపూజ, దేవాలయ ప్రదక్షిణం, గణపతిపూజ, అఖండ దీపాస్థానం, నవగ్రహ ఆరాధనం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీచక్రపూజ, అష్టోత్తర శతకరిశాభిషేకం, మూలవిరాటులకు అలంకరణలు, హారతి పూజా కార్యక్రమాలు జరిగాయి. మధ్యా హ్నం శ్రీసాయిబాబాకు హారతి కార్యక్రమం ఘనంగ జరిగింది. మంత్రపుష్పం, భజన కార్యక్రమం, తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 4గంటల నుంచి సహస్రనామార్చన, గణపతి హోమం, దత్తహోమం, రుద్రహోమం, శ్రీషిరిడీసాయినాథ హోమం, గురుదేవత హోమం, అష్టదిగ్బంధనం, ఆ తరువాత మహాపూర్ణాహుతి, ఆశీర్వచనం, తీర్థ వినియోగం, సాయంత్రం సంధ్యాహారతి, రాత్రికి సేజహారతి పూజా కార్యక్రమాలు జరిగాయి. వార్షికోత్సవ బ్ర హ్మోత్సవాల సందర్భంగ శ్రీసాయిబాబ ఆలయంలో భక్తులతో శ్రీసాయినా మసర్మరణతో మారుమోగింది. ప్రతి ఏటా శామీర్‌పేట సమీపంలోని శ్రీసాయి ముక్తిధామం (శ్రీసాయిబాబా ఆలయం)లో ప్రతి ఏటా ఫిబ్రవరి 18న వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ఇక ప్రతి గురువారం శామీర్‌పేటలోని శ్రీసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం హారతి, అన్నదాన కార్యక్రమం కొనసాగటం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ వార్షికో త్సవ బ్రహ్మోత్స వాల సందర్భంగ భక్తులు అధిక సంఖ్యలోనే పాల్గొని శ్రీసాయి నాథున్ని దర్శించుకున్నారు.



శ్రీసాయి ముక్తిధామంలో శ్రీసాయిబాబాకు అలంకరణ ప్రత్యేక పూజలు దృశ్యం



మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

## దళితులపై దాడులు జరిగితే దళిత సంఘాల మద్దతు కరువు

### జన్వాడ ఘటనపై దళిత సంఘాల నేతలపై ఆగ్రహం

**మొయినాబాద్, ఫి బ్రవరి 18, ప్రభాతవార్త**

దళితులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతుంటే ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు నోరు విప్పకపోవడం దారుణమని తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ఆర్య క్షత్రియ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలం మోకిలా పోలీస్‌స్టేషన్ పరిధిలోని జన్వాడ గ్రామంలో మాదిగలపై 200 మందికిపైగా కొన్ని మతోన్మాద శక్తులు దాడి చేసి నరమేధాన్ని సృష్టిస్తే నేటికి రాష్ట్ర, దేశ దళిత సంఘాలు నాయకులు మౌనంగా ఉండడమేమిటన్ని తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ఆర్య క్షత్రియ ఆగ్రహం వ్యక్తి చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మంగళవారం సిసిరోడ్డు విషయంలో పాత రోడ్డు ఉన్నట్లే వేయాలని మాదిగ కులానికి చెందిన కొంత మంది వద్దని చెప్పడంతో ఆగ్రహించిన బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజేపి నాయకులంతా కలిసి అక్కడ ఉన్నటువంటి మాదిగలపై విచక్షణారహితంగా దాడి చేసి వారిని తీవ్రగా గాయపరిచి చంపడానికి ప్రయత్నించారు. ఈ సంఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్నా తెలంగాణ, అంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పేరు మోసిన దళిత సంఘాలు అంబేద్కర్ సంఘాలు వర్గీకరణ సంఘాల నాయకులు నేటికి నోరు మెదపకపోవడం పట్ల తెలంగాణ బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ఆర్య తప్పుపట్టారు. సంఘటన జరిగిన స్థలానికి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు జన్వాడ గ్రామానికి వెళితే అక్కడ పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేస్తే కూడా వినకుండా నిందితులను అరెస్ట్ చేస్తేవరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేసి అరెస్టు చేసిన తరువాతనే అక్కడి నుంచి వెళ్లిపోయ్యారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలి. జన్వాడ ఘటనలో దాడి చేసిన వారందరిపై కేసులు పెట్టి వారికి తగిన శిక్షవిధించకపోతే బిఎస్పి పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధంగా ఉందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు ఆమోదం తెలుపటం చారిత్రాత్మకం

### తూంకుంట మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్
### మున్సిపాల్టీ 7వ వార్డు కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనే కులగణన బిల్లును ప్రవేశపెట్టటం, ఆమోధం పొందటం చారిత్రాత్మకమని తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు, తూంకుంట గ్రామ మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్ యాదవ్, తూంకుంట మున్సిపాల్టీ 7వ వార్డు కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్ పేర్కొన్నారు. ఆదివారం ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కులగణన బిల్లు తెస్తామని చెప్పటం దాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సిఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక శాసనసభ సమావేశాల్లోనే ఆచరణలో పెట్టటం హర్షించదగ్గ విషయమని అన్నారు. కులగణన బిల్లు వల్ల బిసిలకు న్యాయం జరుగుతుందని, అన్ని వర్గాలకు కూడ సమ న్యాయం జరుగుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవటానికి ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజాపాలనను చేసి చూపిస్తున్నారని ఎద్దు లక్ష్మినాగేశ్‌యాదవ్‌లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను దశలవారీగ అమలు చేయటానికి కృషి చేస్తుందని, ప్రజల్లో నమ్మకం కల్గుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొత్త పరిపాలనను ప్రజలకు చేరువలో ఉండే విధంగ చూస్తుందని వారు అన్నారు. శాసనసభలో కులగణన బిల్లును పెట్టి ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు తూంకుంట మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్‌లు దన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా హిందూ సమ్మేళనం

**మేడ్చల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకుని ప్రతి భారతీయుడు బాధ్యతతో మెలుగాలని శ్రీశ్రీశ్రీ త్రిదిండి అహోబిల రామానుజ జియర్ స్వామీజీ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని న్యూ లిటిల్ లిల్లీ పాఠశాలలో హిందూ సమ్మెళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముడు అంటే ఆదర్శప్రాయుడని, ఆయన జీవన విదానంలో నడుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. రాముని ఆదర్శాన్ని హృదయాల్లో నింపుకుని ప్రజా హితంగా నడుచుకుని, ఆద్యాత్మిక జీవనాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. భారతీయ సంస్కృతి, హిందుత్వ జీవన విదానాన్ని ప్రపంచం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని, ఇతర దేశాల హిందుత్వ జీవన విదానాన్ని అలవర్చుకునే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. దేశంలోని ప్రతి షౌరుడు సనాతన హిందూ కుటుంబ ఆధ్యాత్మిక జీవన విదానాన్ని అలవర్చుకుని ఆనందంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పల ప్రసాద్, ప్రముఖ సంయోజక్ సుధాకర్‌రెడ్డి, కిషన్ రావు, మురళీధర్ గుప్త, మల్లికార్జున్, శ్రీశైలం యాదవ్, రఘురాం, శ్రీనివాస్ గుప్త, అంజనేయులు, లక్ష్మణ్, మోహన్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీ త్రిదిండి అహోబిల రామానుజ జియర్ స్వామీజీ

## లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలి: కోదండరామ్



బహుమతులు అందిస్తున్న ప్రొఫెసర్ కోదండరామ్

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: ఆత్మవిశ్వాసం, పోటీతత్వాన్ని పెంపొందించుకుని లక్ష్యం వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. ఆదివారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో బంధన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కళలు, సంస్కృతి అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్, పెయింటింగ్ తదితర పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా అడుగులు వేయాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ఆసక్తిని గుర్తించి ప్రోత్సహిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ప్రశాంతతను, ఆనందాన్ని ఇచ్చేవి కళలు మాత్రమేనని పేర్కొన్నారు. చిన్నారులు తమ అద్భుతమైన చిత్రలేఖనం ద్వార సమాజహితానికి చైతాన్యానికి నిదర్శనమన్నారు. బాలబాలికలందరికి సృజనాత్మకశక్తిని చిత్రలేఖణం, వ్యాసరచన పోటీల ద్వారా ప్రోత్సహిస్తున్న బంధన్ అకాడమి వ్యవస్థాపకురాలు, ప్రసిద్ద పాత్రికేయురాలు డాక్టర్ వనితను అభినందించారు. ప్రతి ఏడాది తరగతులు, కళాశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసే పెయింటింగ్స్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన దాదాపు 10వేల మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారని, విద్యార్థినీ విద్యార్థులు రోజువారీ ప్రణాళికలో ఏకధాటిగా లైబ్రరీలను సందర్శించి పుస్తకాలను చదవాలని డాక్టర్ వనిత తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.మంజూర్‌హుస్సేన్ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్‌ను సత్కరించారు. హంస హోమియో మెడికల్ కళాశాలకు చెందిన వరస వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్ మోహన్‌రెడ్డికి ఘన సన్మానం



మోహన్‌రెడ్డిని అభినందిస్తున్న కార్పొరేటర్ కాటపల్లి లతా రాంచంద్రారెడ్డి, చిత్రంలో గందమల్ల నరేందర్‌గౌడ్, సత్యంరెడ్డి తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల జరిగిన 5వ నేషనల్ మాస్టర్స్ అథ్లటిక్స్ పోటీల్లో బోడుప్పల్, కేశవనగర్‌కాలనీకి చెందిన జి.మోహన్‌రెడ్డి విజేతగా నిలిచారు. ఈ పోటీలో 800 మీటర్స్, 1500, 5వేల మీటర్స్ రన్నింగ్ రేస్‌లో ఆయన ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆదివారం కేశవ్‌నగర్ కాలనీలో 7లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి హాజరైన 7వ వార్డు కార్పొరేటర్ కాటపల్లి లతా రాంచంద్రారెడ్డి అవార్డు గ్రహిత మోహన్‌రెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించారు. మోహన్‌రెడ్డి సాధించిన మెడల్స్‌ను పరిశీలించి ఆయన్ను అభినందించారు. మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. మోహన్‌రెడ్డి కేశవ్‌నగర్ కాలనీకి చెందినవారు కావడం తమ కాలనీకి గర్వకారణమని కేశవ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు గందమల్ల నరేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాటపల్లి రాంచంద్రారెడ్డి, సత్యంరెడ్డి, కాలనీవాసులు పుల్ల అబ్బయ్యగౌడ్, నరేందర్, మణిక్యారెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, గుండగౌని శ్రీధర్‌గౌడ్, ఎం.బాల్‌రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వరచారి, వినోద్‌గౌడ్, జయరావు, కాంట్రాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో బాలరాముడిని దర్శించుకున్న ఎమ్మెల్యే తలసాని



కంటోన్మెంట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: అయోధ్య రామ మందిరాన్ని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. అయోధ్య ఎమ్మెల్యే రాంచందర్ బిఆయితో కలిసి బాలరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం రామ్ రసోయ్ ట్రస్టీ సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు. హనుమాన్ గడీని దర్శించుకొని పూజలు నిర్వహించిన అనంతరం గురూజీ రాజుదాస్‌ను కలుసుకొని ఆశీర్వాదం తీసుకున్నారు.

## మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత: కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ తదితరులు

దుండిగల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: దుండిగల్ పురపాలిక సంఘం 20వ వార్డు పరిధి బౌరంపేట ఇందిరమ్మ కాలనీలో రూ,13 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆదివారం కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా కాలనీలో పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామన్నారు. కాలనీవాసులకు అనుగుణంగా మౌళిక వసతుల కల్ప నకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళీయాదవ్, వార్డు అధ్యక్షులు కామేష్, సోమరాజు, స్థానికులు పాల్గొన్నారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీని ఓడిద్దాం

### డాక్టర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్




ధర్నా చేపట్టిన అంబేద్కర్ నేషనల్ ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ నాయకులు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: రాజ్యాంగం స్థానంలో మనుధర్మ బానిస వ్యవస్థ అమలుకు కుట్రలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని డాక్టర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేసించి ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించాలన్నా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నా బీజేపీని గద్దె దించాలని అన్నారు. ఓబీసీలకు, మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈవీఎంలను రద్దు చేసి, బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు జి.నర్సింగరావు, శంకర్, మహేశ్వర్‌రాజు, కల్పన, దాస్ రామ్‌నాయక్, లక్ష్మణ్, వీరస్వామి, రాజలింగం పాల్గొన్నారు.

## సునీతారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బండ్లగూడ కార్పోరేషన్ కాంగ్రెస్ నేతలు

నార్సింగి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్‌రెడ్డికి ఆదివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. బండ్లగూడ కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు డప్పు నవీన్, బ్యాగరి శ్రీనివాస్ తదితరులు సునీతారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సునీతారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం వలన రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందన్నారు. ఆది నుంచి నిరుపేదలకు అండగా ఉంటూ, వారి ఎదుగుదలకు అనేక సంక్షేమాభివృద్ధి పతకాలు సమర్థవంతంగా అమలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఎవరెన్ని విధాలుగా తొక్కాలని చూసినా ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా ఉందని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉవ్వెత్తున ఉబికి వచ్చి తెలంగాణ ప్రజలు హస్తానికి అధికారం ఇచ్చారన్నారు. మరో దశాబ్ద కాలం పాటు నిరాటంకంగా తెలంగాణ గడ్డను ఏలేది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. హ్యాట్రిక్ జడ్పి చైర్మన్ సునీతరెడ్డి రాకతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుండదని అభిప్రాయపడ్డారు.

## ఘనంగా నవదుర్గ మహిమ పూజ మహోత్సవం



అమ్మవారికి బోనం సమర్పించేందుకు వెళ్లుతున్న మహిళలు

నాచారం, ఫిబ్రవరి 18 ప్రభాత వార్త: నాచారంలోని గొల్లముత్యాలు బావి వద్ద చింతల పరుషరామ్ యాదవ్, చింతల నాగరాజ్ యాదవ్, చింతల హారిణి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నవదుర్గ మహిమ పూజ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా యాదవులు పెద్ద ఎత్తున అమ్మవార్లకు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నవశక్తి మహామాతలైన శ్రీ మహాకాళి, కనకదుర్గ, ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ, రక్తమైసమ్మ, కట్టమైసమ్మ, నల్లపోచమ్మ, గండిమైసమ్మ, ఈదమ్మ అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. కనక దుర్గ మాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ నవదుర్గ మహిమా పూజా మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తున్నామని చింతల పరుశురాం యాదవ్ పేర్కొన్నారు.

## మున్నూరుకాపు వసతిగృహం నిధుల్లో అవకతవకలు

### మేనేజింగ్ ట్రస్టీ పాండు రంగారావు ఆరోపణ

హైదరాబాద్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త: మున్నూరుకాపు వసతిగృహం నిరుపేదలకోసం నిర్మించిందని,దాని నిధుల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని వసతి గృహం మేనేజింగ్ ట్రస్టీ ఆకుల పాండు రంగారావు ఆరోపించారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమూవేశంలో ఆయన మాట్లాడుతూ 1965లో మున్నూరుకాపు కులంలో పేద విద్యార్థుల కోసం నిర్మించడం జరిగిందన్నారు. సేవా దృక్పథంతో నిర్మితమైన ఆవసతి గృహంలో నేడు కొంతమంది ట్రస్టీల వల్ల విద్యార్థులకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. వసతి గృహానికి సంబంధం లేని బ్యాంక్ అకౌంట్ల ద్వారా లావాదేవీలు చేస్తున్నారని ఈవిషయంలో పెద్దఎత్తున నిధుల దుర్వినియోగం జరిగాయని ఆరోపించారు. తాము కూడా ట్రస్టీలమే అయినా మమ్ముల్నీ సంప్రదించకుండానే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు.ఈసమూవేశంలో ట్రస్టీలు మంద సూర్యప్రకాశ్, నిమ్మ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు మెరుగైన సమాజ నిర్మాణానికి పాటుపడాలి

### ప్రముఖ మెజీషియన్ సామల వేణు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సామలవేణు, అసోసియేషన్ ప్రతినిధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 18,ప్రభాత వార్త: జర్నలిస్టులు మెరుగైన సమాజ నిర్మాణానికి పాటుపడాలని ప్రముఖ మెజీషియన్ సామల వేణు అన్నారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం నూతన సంవత్సరం క్యాలెండర్, మున్నూరుకాపు యూత్‌ఫోర్స్, స్టిక్కరన్లను రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా సామల వేణు మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, ప్రజాసమస్యలను భుజాన వేసుకుని కుటుంబాలను సైతం మరిచిపోయి పనిచేస్తారన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటే మరింత మెరుగ్గా తమ సేవలు అందిస్తారన్నారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు మహిళా సంఘం అధ్యక్షురాలు బండి పద్మ, సీనియర్ జర్నలిస్టులు తులైల శ్రీనివాస్, వివిధ జిల్లాల అధ్యక్షులు పగడాల అరుణ్‌కుమార్, తుడి జనార్ధన్, వేల్పుల శ్రీనివాస్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



హైకోర్టు రోడ్డులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేని దృశ్యం

చార్మినార్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : పాతబస్తీ హైకోర్టు రహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు కంచె లేనందున నిత్యం ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు.ఎన్నో ఏళ్ల నుంచి స్థానిక ప్రజలు కంచె ఏర్పాటు చేయాలని పలు మార్లు విద్యుత్ శాఖ అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయింది.హైకోర్టు రహదారిలోని ఫోస్టాఫీస్‌కు సమీపంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉంది.కాగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నుంచి విద్యుత్ వైర్లు రహదారి వరకు ఉన్నాయ.రాత్రి వేళల్లో వాహనదారులు ప్రయాణం చేస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తగిలే ప్రమాదం ఉంది.వర్షం కురిసే సమయంలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రక్క నుంచి నడిచి వెళ్లె సమయంలో పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాతబస్తీ హైకోర్టు రహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యంగా ఉంటారు : ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



తిరుమలగిరిలో ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: క్రీడాకారులకు నిత్యం వ్యాయామం స్పోర్ట్స్‌పైన ఆసక్తి చూపితే చెడు అలవాట్ల ఆలోచన్లు ఉండవని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఆర్చిబిషఫ్ కార్డినల్ డాక్టర్ పూల ఆంథోని గౌర వార్థం యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ అధ్వర్యంలో అదివారం సాయంత్రం తిరుమలగిరిలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో నిర్వహిం చిన ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌ను ఆయన శాంతి కాపోతాలు (పావురాల)ను ఎగర వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని కంటోన్మెంట్ మల్కాజిగిరి ప్రాంతాల్లో ఒలింపిక్ క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారన్నారు. అదే విధంగా అంతర్జాతీయ పోటీల్లో మెడల్ సాధించిన వారు అత్యధికంగా ఈ ప్రాంతానికి చెందిన వారే ఉన్నారన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు పి.భాగ్యశ్రీ, అల్వాల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వి.జీవకన్, హోలీ ఫ్యామిలీ చర్చి ఫాస్టర్,రెవరెండ్ మర్రెడ్డి మార్కెట్ మాజీ చైర్మన్ ఖదీర్ వన్ యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు రేమండ్ మైఖేల్, లూయిస్, సఅరుణ్ రాజ్ తనయుడు అశ్విన్ నాయుడు, బచన్‌లు పాల్గొన్నారు.

## కులగణన చేసి..ఎస్సీఉపకులాల వాటా తేల్చాలి

### ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బైరి వెంకటేశం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశం తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎస్సీ కులాల జగణన నిష్పక్షపాతంగా చేపట్టి ఉపకులాల వాటా ఎంతో తెల్చాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన ద్వారా ఎస్సీ వర్గీకరణకు కూడా పరిష్కారం లబిస్తుందన్నారు. మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మాల, మాదిగ, ఉపకులాలకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసివచ్చేబడ్జెట్‌లో మూడు వర్గాలకు సమప్రధాన్యత క్రమంలో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు ఎస్సీలలోని 59 ఉపకులాల వారందరికీ కులధ్రువీకరణ పత్రాలను తహసీల్దార్ల ద్వారానే ఇచ్చే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని అన్నారు. కొన్ని ఉపకులాల వారికి ఆర్డీవో ద్వారా ఇస్తుండటం వల్ల సకాలంలో కుల పత్రాలు పొందిన ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి తమసమస్యలు వన్నవించడానికి అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో సమితి రాష్ట్ర నాయకులు టిఎన్ స్వామి, చంద్రగిరి సత్యనారాయణ, కర్నె రామారావు, మటపతి నాగయ్య, రాములు, రాజారామ్, రవీందర్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

## బ్రాహ్మణులు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలి



సమావేశంలో పాల్గొన్న వరల్డ్ బ్రాహ్మణ ఫెడరేషన్ తెలంగాణ శాఖ ప్రతినిధులు

చార్మినార్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : బ్రాహ్మణులు అన్ని రంగాలలోను మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని వరల్డ్ బ్రాహ్మణ ఫెడరేషన్ తెలంగాణ శాఖ అధ్యక్షులు శ్రీ కిషన్ శర్మ,వర్కింగ్ ప్రెశిడెంట్లు లక్ష్మీ నరసింహరావు, గోపాల్ శర్మలు అన్నారు.పాతబస్తీ ఘాన్సీ బజార్‌లోని గాయత్రీ భవన్‌లో ఆదివారం తెలంగాణ శాఖ వరల్డ్ బ్రాహ్మణ ఫెడరేషన్ సమావేశం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలోని బ్రాహ్మణుల సమస్యలపై ఫెడరేషన్ ప్రతినిధులు సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఫెడరేషన్ అన్ని విధాల కృషి చేస్తుందని,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణులకు ప్రత్యేకంగా ఫెడరేషన్ ఏర్పాటు చేసి గతంలో మాదిరిగానే సంక్షేమ పథకాలను అమలు చేయాలని తెలిపారు.బ్రాహ్మణులను ఏకతాటిపై తీసుకురావటానికి ఫెడరేషన్ అన్ని విధాల పాటు పడుతుందని,రాష్ట్ర ఐటి శాఖ మంత్రి డి.శ్రీ ధర్ బాబును కలిసి వినతి పత్రం అందజేయనున్నామని వారు తెలియజేశారు.ఈ సమావేశంలో తెలంగాణ శాఖ బ్రాహ్మణ ఫెడరేషన్ ప్రతినిధులు రమణ్ రానా,రంగారావు,నర్సింహ్మారావు,ఉమేష్ శర్మ,సునీల్, దేశ్‌ముఖ్,అభిషేక్,సోనం శర్మ,అశోక్ కుమార్,గోపాల్ శర్మ,ఓం ప్రకాష్, అనిల్ కుమార్,తేజో విజయ్ కుమారితో పాటు పలువురు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన నూతన నర్సింగ్ సిబ్బంది



కొత్తగా విధుల్లో చేరిన నూతన నర్సింగ్ సిబ్బందిని అభినందించిన సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్

అఫ్జల్‌గంజ్,ఫిబ్రవరి 18ప్రభాత వార్త: ఉస్మానియా ఆసుపత్రిల్లో నూతనంగా విధుల్లో నర్సింగ్ సిబ్బంది చేరారు. వారిని ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా విధులల్లో చేరిన నర్సింగ్ సిబ్బంది వైద్యం నిమిత్తం ఆసుపత్రిలో చేరిన రోగులకు మానవతాదృక్పథంలతో స్పందించి, వైద్య సేవలు అందించాలన్నారు.ఇటివల రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిన నర్సింగ్ సిబ్బందికి నియామక పత్రాలను అందచేసిన నర్సింగ్ సిబ్బంది,ఉస్మానియా ఆసుపత్రిల్లో ఖాళీగా ఉన్న 137 మంది నర్సింగ్ పోస్టులకుగాను 115మంది కొత్తగా నర్సింగ్ ఆఫీసర్లు చేరారు.వారిని కాన్స్ రెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విధులల్లో చేరిన నర్సింగ్ సిబ్బందితో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు.విధి నిర్వహణ లో ఓర్పు,సహనంతో విధులు నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు.ఉస్మానియా ఆసుపత్రికి మంచి పేరు తీసుకోరావాలన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటి సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ డాక్టర్ సాయిశోభ,అనురాధ,నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం



వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కాలనీ వాసులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీవివేకానంద నగర్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఈసమావేశంలో కాలనీ సభ్యులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు ఉన్న విధి విధానాలు భవిష్యత్తులో అనుసరించాల్సిన విధి విధానాల గురించి కాలనీ వాసులు చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చారు. రాబోయే రోజుల్లో కాలనీలో సంక్షేమ సంఘం ఎన్నికలు సజావుగా జరిపించాలని కోరారు. అందుకు గాను ఎన్నికల అధికారులుగా సామా కొండల్ రెడ్డి, పి.రామచంద్రారెడ్డిలు నిర్ణయించి సమావేశంలో తీర్మానం చేశారు.ఎన్నికలు పూర్తి అయి కొత్తగా అధ్యక్షుని భాద్యతలు అప్పజెప్పే వరకు ఎన్నికల కమీషన్ తీసుకునే నిర్ణయాలకు లోబడి పనిచేస్తామని కాలనీ సభ్యులు తీర్మానించారు. ఈతీర్మాన పత్రాన్ని ప్రస్తుత అధ్యక్షులు రోనంకి జగన్నాధం ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈసమావేశంలో పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్, కాయితీ యాదవరెడ్డి,దేవిరింటి మస్తాన్‌రెడ్డి, ప్రసాద్, రమేష్, శ్రీనువాస్, హారికృష్ణ, రఫీక్, రోషయ్య, రవి, నర్సింగరావు, కమ్మరి శ్రీను, కలవల ఏడుకొండలు, జమిడి రాజు, హైటెక్ ప్రసాద్‌తో పాటు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర కులగణన చట్టాన్ని తీసుకురావాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం

హైదరాబాద్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమగ్ర కులగణన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని అదేసమయంలో అన్ని రాజకీయ పార్టీలు ఈతీర్మాణానికి మద్దతు తెలుపడం హర్షణీయమని బిసి సంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం తెలిపారు. ఈమేరకు ఆదివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మాణం అస్పష్టంగా ఉందని తీర్మాణం కాకుండా దీనికి జ్యూడిషియల్ కమిషన్ లేదా ప్రత్యేక చట్టం చేస్తే బాగుండేదన్నారు.గత ప్రభుత్వంలో బిసిలకు నాలుగు మంత్రి పదవులు దక్కగా కాంగ్రెస్ పాలనలో నేడు కేవలం రెండు మంత్రి పదవులు మాత్రమే ఉన్నాయన్నారు. బిసిలకు కూడా ఉపముఖ్యమంత్రి పదవి దక్కాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్, మీడియా కోఆర్డినేటర్ జలపల్లి కిరణ్, గ్రేటర్ ఉపాధ్యక్షులడు పందరి నాథ్ తదితరులు ఎపాల్గొన్నారు.

## ఎన్నికల్లో బంజారాల అండను మరిచిపోను: సబితా ఇంద్రారెడ్డి



సేవాలాల్ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆదివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు కనుల పండువగా జరిగాయి. బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి హాజరై సంత్ సేవాలాల్ మహారాజ్‌కు పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించిన బంజారాలను మరిచిపోనని అన్నారు. అనంతరం ఆమె నిర్మాణంలో ఉన్న సంత్ సేవాలాల్ మహారాజ్ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు ఇంద్రాత్ రవినాయక్, అర్కల భూపాల్‌రెడ్డి, బొక్క రాజేందర్‌రెడ్డి, ఎనుగుల అనిల్ యాదవ్, ధనలక్ష్మి రాజ్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు జటావత్ రవినాయక్, మాజీ ఎంపిటిసి జె.శ్రీనివాస్ నాయక్, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, సిద్దాల బీరప్ప, గడ్డమీది లక్ష్మణ్, నాగరాజు పాల్గొన్నారు.



సతీష్ నాయక్ గురుస్వామి అంతిమయాత్రలో పాడెమోస్తున్న తాజా మాజీ సర్పంచ్ జిలెళ్ల వెంకట్‌రెడ్డి తదితరులు

# గురుస్వామి సేవలు చిరస్మరణీయం

## అంతిమ యాత్రలో పాడే మోసి మాజీ సర్పంచ్

**నందిగామ, ఫి బ్రవరి 18, ప్రభాతవార్త** క్రమశిక్షణకు మారుపేరుగా చిలి చి అందరి అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న గురుబ్ర హ్మశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి అంత్యక్రియలు ఆదివారం కన్నీటి వీడ్కోలు మధ్య జరగింది. నందిగామ మండల కేంద్ర తాజా మాజీ సర్పంచ్ జిల్లేళ్ల వెంకటరెడ్డి స్వయంగా గురుస్వామి సతీష్‌నాయర్ పాడెమోశారు. సతీష్ నాయర్ అమరహే అంటూ అయప్ప భక్తులు అభిమానులు ఆయ పార్టీల రాజకీయ ప్రముఖులు దారి పొడవునా పూలు చల్లుతో అంతిమయాత్ర కొనసాగించారు. కడసారి అంత్యక్రిల్లో పాల్గొన్న వారిలో మాజీ ఉపసర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్, తుమ్మల నరసింహులు యాదవ్, తుమ్మల జగన్‌యాదవ్ ,లింగం గౌడ్, పట్వారి శ్రావణ్, చింటూ, మామిడి భీమ్‌రెడ్డి రంగా పూర్ రాజశేఖర్‌గౌడ్, జటావత్ లక్ష్మణ్ నాయక్, జటావత్ శ్రీను నాయక్, కారోబార్ జేటావత్ శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ మహమ్మారిని పారాదోలండి



**నవాబుపేట, ఫి బ్రవరి 18, ప్రభాతవార్త** ప్లాస్టిక్ మహమ్మారీ రోజు రోజుకు కాలుష్యంపై బుసలు కొడుతుందని బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎంపి జేకేఎంర్ పొండేషన్ వ్యవస్థాపకులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని ఎల్లకొండ పుమామిడి తదితర గ్రామాల్లో జూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్లాస్టిక్ ద్వారా వాతావరణం దెబ్బతింటోందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో జూట్‌బ్యాగులు వాడాలని వారు ప్రజలను కోరారు. ఈ కార క్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సారజగన్ దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు గాలయ్య జల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివ ప్రభు సీనియర్ నాయకులు రామకృష్ణరెడ్డి, నర్సింలు నర్సిహాచారి శ్రీధర్ రావు మాణికంఠరెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గురుకుల పాఠశాలలో ఘనంగా పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**మొయినాబాద్, ఫి బ్రవరి 18, ప్రభాతవార్త** ఈ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల చేవెళ్లలో 10వ తరగతి విద్యార్థులకు,9వ తరగతి విద్యార్థులకు ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా గాంధీకింగ్ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రసాద్ గొల్లనపల్లి భాస్కర్ మెడికల్ కాలేజీ వైద్యురాలు డాక్టర్ క్రాంతి, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బంట్వారం ప్రిన్సిపాల్ ఉషారా ణి, శంకర్‌పల్లి ప్రిన్సిపాల్ జయమ్మ విచ్చేయడం జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ప్రసాద్‌మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండేకు మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్యం వైపు ముందుకుసాగాలని మంచి విలువలని అలవర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ క్రాంతి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని తెలియజేస్తూ విద్యార్థులు సైన్స్ చదవడంవల్ల కలిగే ఉపయోగాలు వినూత్నంగా సైన్స్ పరిశోధనలు చేసే దిశగా రాణించాలని విద్యార్థినులను ప్రేరేపిస్తూ ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవానికి వినూతన నమూనాలను ప్రదర్శించేందుకు విద్యార్థినులకు పదివేల రూపాయల నగదును అందజేయడం జరుగుతుంది. ప్రిన్సిపాల్స్ రమాదేవి, జయమ్మ, ఉషారాణి మాట్లాడారు. అనంతరం విద్యార్థినులు ఉపాధ్యాయ అధ్యాపక బృందం అందరిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రసాద్, డా.క్రాంతి, జయమ్మ ఉషారాణి ప్రిన్సిపల్ రమాదేవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సిసిరోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



సిసిరోడ్డు పనలను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ధారూర్, ఫి బ్రవరి 18, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని శాలివాహన కాలనీలో 5లక్షలతో సిసిరోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎన్నో రోజుల కలను నెరవేర్చిన శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబాఖాన్ మాజీ ఉప సర్పంచ్ యూనుస్ బుజ్జయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలి

## టిపియుఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్

**చేవెళ్ళ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని టిపియుఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలన్నారు.317 జీఓ ద్వారా స్థానికులకు తీవ్ర అన్యాయం ఇతర జిల్లాలకు బదిలీ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులను తిరిగి స్థానికత అధారంగా ప్రత్యామ్నాయ అవకాశం కల్పించి తిరిగి రంగారెడ్డి జిల్లాకు తీసుకువాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నంబర్ 57 ద్వారా 2003 డిఎస్సీ ఉపాధాయులకు నోటిఫికేషన్ ఆధారంగా పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. నూతన ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టో అమలులో బాగం గా సిపిఎస్ విదానం రద్దు చేసి రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాద్యాయులకు పాలపెన్షన్ విదానం అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు అర్దిక భద్రత కల్పించాలన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రైవేటు అసుపత్రులలో హెల్త్ కార్డుల ద్వారా చికిత్స అందించాలని కోరారు. గత ప్రభుత్వ హయంలో ఇచ్చిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడ అంగీకరించలేదన్నారు. ఇందుకు అనుగుణంగా నూతన ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని ఇహెచ్ఎస్‌ని అమలు పరుచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఎలను సత్వరమే ప్రభుత్వం ప్రకటించి పిఆర్‌సి అమలు చేయాలన్నారు. న్యాయపరమైన విధానాలను పరిష్కరించి మల్లిజోన్‌లో నిలిచి పోయిన బదిలీలను పదోన్నతులు అమలు చేయాలని టిపియుఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్ డిమాండ్ చేశారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల పంపిణీ





**తలకొండపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** ప్రస్తుత టెక్నాలజీ తగ్గట్టుగా మన పాఠ్య పుస్తకాలలో ఉన్న పాఠ్యాంశాన్ని వీడియో రూపంలో చూస్తూ వినడం ద్వారా సులభంగా అర్థం చేసుకుని నేర్చుకోవడానికి వీలవుతుందనే ఉద్దేశంతో ఈ పుస్తకాలను రూపొందించడం జరిగిందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుం కిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. మన నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులందరికీ ఈ పాఠపుస్తకాలను అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఫౌండేషన్ సభ్యులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి సీనియర్ నాయకులు రేణురెడ్డి కిషన్‌శెట్టి రాజశేఖర్ శంకర్ శివకుమార్ జనార్దన్ శ్రీను భరత్‌రెడ్డి రాహుల్ రమేష్ హైమద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి.



హెల్త్ క్యాంపులో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి

**చేవెళ్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో సిఎస్‌సి హెల్త్‌కేర్ వారి ఆధ్వర్యంలో సిపిఐ కాలనీ పేస్ టూలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలని, పరిసరా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిఎస్‌సి, గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు 32 టెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మహ్మద్ మస్తాన్, సాయితేజ,రాజశ్రీ,అబూ సోఫియాన్, సందీప్, మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల,సుగుణమ్మ, వెంకటమ్మ, బాగ్యమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణం అభినందనీయం

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త):** గ్రామాల్లో నూతనంగ దేవాలయాలు నిర్మించుకోవడం ఎంతో అభినందనీయమని షాద్‌నగర్ ఎమ్మెలేనయ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో శ్రీ శివరామాంజనేయస్వామి దేవాలయ ప్రారంబోత్సవం, నాభిశిల, ధ్వజస్థంబం, నవగ్రహా, గణపతి కుమారస్వామినందీశ్వర, శ్రీకృష్ణ, పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలందరు ఐఖ్యంగ ఉండి నూతన దేవాలయం నిర్మించుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసిరావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, అంజనేయులు, బాల్‌రాజు, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ ఈకేవైసీ తప్పనిసరి చేయించుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి తులసి

**చేవెళ్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** పట్టాదారు పాసుపుస్తకం ఉండి పీఎం కిసాన్ డబ్బులు ఖాతాలో పడుతున్న రైతులు ఈకేవైసి అప్‌డెట్ ప్రక్రియను తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి తులసి పేర్కొన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలో ఆదివారం ఏవో తులసి పర్యటించి వ్యవసాయ విస్తరణాధికారులు నిర్వహిస్తున్న పీఎం కిసాన్ ఈకేవైసి అప్‌డెట్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి తులసి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా రైతులకు పంటపెట్టుబడి సాయం అందుతున్న క్రమంలో ప్రభుత్వం ఈకేవైసి అప్‌డెట్ ప్రక్రియను తప్పనిసరిగా చేసిందన్నారు. ఇప్పటి వరకు చేవెళ్ల మండలంలో 92శాతం పీఎం కిసాన్ ఈకేవైసి అప్‌డెట్ ప్రక్రియ పూర్తయిందని, మిగితా 8శాతం మంది రైతులు విదిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈకేవైసి అప్‌డెట్ ప్రక్రియను పూర్తి చేసుకోలేని యెడల తదుపరి విడుత ఖాతాలో పంట పెట్టుబడి సాయం పడదని తెలిపారు. బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం లేని రైతులు కూడా తప్పని సరిగా లింక్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి స్వాతిప్రియ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



పీఎం కిసాన్ ఈకేవైసీ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న ఏవో తులసి



సీసీ రోడ్డు పనులను ప్రారంబిస్తున్న నాయకులు

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**కొడంగల్,ఫిబ్రవరి 18ప్రభాతవార్త** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,అందులో భాగంగా గ్రామాల్లో కనీస అవసరాలైన సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరి చేయడం జరిగిందని పీసీసీ సభ్యులు ఎండీ. యూసుఫ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మీపల్లి,అన్నారం,హస్నాబాద్ గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను వారు ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. హస్నాబాద్ గ్రామంలో పీర్ల మసీదు నుంచి లంగర్‌కుంట వరకు ఓ సీసీ రోడ్డు,వైకుంఠధామం వెళ్ళే దారిలో మరో సీసీ రోడ్డు పనులకు పూజలు నిర్వహిస్తు పనులను ప్రారంబించారు.హస్నాబాద్ గ్రామంలో రూ.50లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నట్లు వారు తెలిపారు.ఆయా గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్డు పనుల ప్రారంభ కార్యక్రమంలో చిట్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి,ఎంపీటీసీ శివప్ప తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి బస్సు యాత్రను విజయవంతం చేయాలి

## మండల పార్టీ అధ్యక్షుడు సందీప్ కుమార్

**పెద్దేముల్, పిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఈ నెల 20న సోమవారం నాడు తలపెట్టిన బిజేపి బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సందీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చెవెళ్ల పార్లమెంటు పరిధిలో తాండూరు నుంచి ధారుర్ వరకు చేపడుతున్న బస్సు యాత్రకు ముఖ్య అతిథులుగా గోవా సీఎం ప్రమోద్ సావంత్, బిజేపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్, మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హజరు కానున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే బిజేపి బస్సు యాత్రను ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, పార్టీ శ్రేణులు హజరై విజయవంతం చేయాలని కోరారు.

# సర్దార్ పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయం



పాపన్నగౌడ్‌కు పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మహేశ్‌గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** బహుజనధీరుడు సర్దార్ పాపన్న ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పాపన్న చౌరస్తాలో ఆదివారం 45వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. ఘణపురం గౌడ పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహేశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. మొగలాయిల ఆరాచక పాలనను ఎదురించి బహుజనుల రాజ్యం స్థాపించి సుపరిపాలన అందించిన పాపన్నగౌడ్ సేవలు మరువలేనివన్నారు. గ్రామాల్లో సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని గౌడ సంఘాల నాయకులకు ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఘణపుర ం గౌడ్ సంఘం అధ్యక్షులు వేముల లక్ష్మయ్యాగౌడ్, ఘట్‌కేసర్ గౌడ సంఘం నేతలు సార శ్రీనివాస్‌గౌడ్, అబ్బగోని వెంకట్‌రావు, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు వేముల శంకర్‌గౌడ్, నాయకులు వేముల భాస్కర్‌గౌడ్, గోవర్దన్‌గౌడ్, పల్లె మధుసూధన్‌గౌడ , వేముల మహేశ్వర్‌గౌడ్, సదాశివులుగౌడ్, అభిమణ్యగౌడ్, వేముల కేశవనాథంగౌడ్, విజయ్‌గౌడ్, రాజుగౌడ్, గోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మహేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్, గణేశ్‌గౌడ్, సురేశ్, ప్రదీప్, సంజయ్, శ్రీనివాస్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వాహనాల వినియోగం-లోపాలపై చర్చ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో విద్యుత్ వాహనాలపై సదస్సు జరిగింది. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'నెట్ జీరో ఎమిషన్స్-ఎలక్ట్రికల్ వెహికల్, హైడ్రోజన్' అనే అంశంపై పానెల్ చర్చ నిర్వహించారు. ఎలక్ట్రికల్ వాహనం వినియోగం, లోపాలను హైడ్రోజన్ వెహికల్ ప్రయోజనాలపై ప్రొఫెసర్లు చర్చలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి కె.శ్రీనివాస్ చలపతి, ప్రొఫెసర్లు సికిందర్‌బాబా, కృష్ణయ్య, నాగకిషోర్, నరేశ్‌కుమార్‌గౌడ్, వి.శ్రీకాంత్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల ప్రశ్నలకు వారు సమాధానం చెప్పారు. సదస్సులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.

# అయోధ్య బాలరాముని దర్శనానికి కరసేవకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** అయోధ్యలో బాలరాముని దర్శనానికి కరసేవకులు తరలివెళ్లారు. ఉమ్మడి ఘట్‌కేసర్ మండలానికి చెందిన 30 మంది కరసేవకులు ఆదివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి అయోధ్యకు బయలు దేరారు. శ్రీరామ్ దర్శన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ఆర్ఎస్ఎస్, బిజెపి, కరసేవకుల కోసం ప్రత్యేక రైలు నడుపుతున్నారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అయోధ్య వెళ్తున్న కరసేవకులకు రైల్వేస్టేషన్‌లో కలుసుకొని క్షేమంగా వెళ్లి బాలరామున్ని దర్శించుకోవాలని సూచించారు. రామజన్మభూమి సందర్శనకు రైలు ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినివైష్ణవ్ లకు ఎంపిపి సుదర్శన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ కరసేవకులు అయోధ్యకు బయలు దేరారు. గు ండ్ల అంజనే యులు, గుండ్ల బాల్‌రాజ్, అబ్బసాని యాదగిరియాదవ్, కుతాడి నర్సింహ , కోటేశ్వరరావు, మెడబోయిన నర్సింహ్మా, ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రాజ్, కొండల్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్, మల్లారెడ్డి, వామిని, విద్యాసాగర్, ధర్మారెడ్డిలు అయోధ్యకు వెళ్లారు.

# నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం వడిచర్ల గ్రామంలో జాతీయ ఉపాధిహమీ పథకం(ఎన్ఆర్ ఈజీఎస్)లో మంజూరైన నూతన సీసీ రోడ్లను కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆదివారం పనులను ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వడిచర్ల గ్రామంలో 15 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వార మంజూరైన నూతన సీసీ రోడ్ల పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.వడ్ల వెంకటయ్య ఇంటి నుండి రస్నం నర్సిములు ఇంటి వరకు 64మీటర్లు,కృష్ణయ్య ఇంటి నుండి బొందలగడ్డ వరకు120మీటర్లు,రాజు ఇంటి నుండి అమృతమ్మ ఇంటి వరకు 60మీటర్లు, బోనవ్వగూడి నుండి దస్తప్ప ఇంటి వరకు 60మీటర్లు,రాములు ఇంటి నుండి కిష్టప్ప ఇంటి వరకు 60మీటర్లసీసీ రోడ్లను ప్రారంభించడం జరిగిందని వడిచర్ల గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, రాములు,నారాయణగౌడ్,రాఘునందన్‌రెడ్డి, శ్రీను,శివరామ్‌రెడ్డి, నర్సింహరెడ్డి, జనర్దన్, యాదప్ప,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.





టోర్నీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న గోదాదేవిసత్యం

# క్రీడాకారుల ఎదుగుదలకు టోర్నీలు దోహదం

**ఆమనగల్లు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** క్రీడాకారుల ప్రతిభ పాటవాలను వెలికితీయడానికి గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలను నిర్వహించాలని శెట్టిపల్లి గ్రామ తాజామాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం అన్నారు. టోర్నీల నిర్వహణతో క్రీడాకారుల ప్రోత్సాహం లభించినట్లు అవుతుందని, ఇది ఆటగాళ్ళ నైపుణ్యాల ప్రదర్శనకు దోహదపడుతాయని ఆమె ఉద్ఘాటించారు. ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ టోర్నీ ముగింపు వేడుకల్లో ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసంధర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో గోదాదేవిసత్యం మాట్లాడుతూ క్రీడలు శారీరక ధారుడ్యానికి, క్రమశిక్షణకు దోహదపడుతాయన్నారు. మారుమూల గ్రామాల్లో ప్రతిభ కల్గిన క్రీడాకారులు ఉంటారని ప్రోత్సహిస్తే తప్పకుండా మరింత రాణించి ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. స్నేహపూర్వక వాతావరణమే క్రీడాకారుల ఎదుగుదలకు దోహదపడుతాయని చెప్పారు. శెట్టిపల్లి గ్రామంలో మూడురోజుల పాటు నిర్వహించిన 3వ ఓపెన్ వాలీబాల్ టోర్నీలో వివిధ ప్రాంతాల క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటారని, భవిష్యత్తులో మరిన్ని టోర్నీలను నిర్వహించేందుకు 3వ ఓపెన్ టోర్నీ స్పూర్తిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, మల్లేశ్, మహమూద్, గాజుల సురేష్ తదితరులు ఉన్నారు.

**సత్తా చాటిన వివేకా విద్యాభారతి క్రీడాకారులు**

ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో మూడు రోజుల పాటు జరిగిన 3వ ఓపెన్ వాలీబాల్ టోర్నీలో వివికా విద్యాభారతి పాఠశాలకు చెందిన క్రీడాకారులు సత్తా చాటారు. మూడు రోజుల పాటు జరిగిన పోటీలలో బాలికలు, బాలుర విభాగంలో పాఠశాల క్రీడాకారులు పాల్గొని రెండు విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ చాటారు. వివిధ జట్లపై మంచి ప్రదర్శన చేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో వివేకా విద్యాభారతి పాఠశాల పూర్వ విద్యార్థులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని వివేకా విద్యాభారతి పాఠశాలకు చెందిన 2001-02 విద్యాసం వత్సరం పదవతరగతికి చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో కలుసుకున్నారు. మైసిగండి గ్రామంలోని ఓఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. రెండు దశాబ్దాల తరువాత కలుసుకోవడంతో బాల్యమిత్రులు గత స్మృతులు నెమరువేసుకుని ఆనందంగా గడిపారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిపోయిన నాటి విద్యార్థులు బాలురులతోపాటు బాలికలు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. నాటి ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వరశర్మ, కన్నాజీ, అవ్వారి శివలింగం, మహమూద్, హజ్రా, సుమతి, ఆశలత, యాదయ్యలను ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటారు. అనంతరం ఆటపాటలతో సరదా గడిపి సందడి చేశారు. కార్యక్రమంలో కండెసాయి, ఉదయ్‌కుమార్, వెంకటరమణ, వెంకటరాఘవ, రాజేంద్రప్రసాద్, దేవేందర్, అనిత, సూర్యచంద్రిక, అరుణ, సుజాత తదితరులు ఉన్నారు.

# విద్యానగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపి పాష, కాలనీవాసులుల

**ఆమనగల్లు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం కాలనీ అసోషియేషన్ సభ్యులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో అసోషియేషన్ అధ్యక్షుడు ఎంపి పాష నేతృత్వంలో సభ్యులు, కాలనీవాసులు కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తోడ్పడాలని విన్నవించారు. సీసీరోడ్లు, అండర్‌డ్రైనేజీ, మంచినీరు, వీధి దీపాలు, డంపింగ్ యార్డు, కమ్యూనిటీ హాల్ వంటి సౌకర్యాలు కల్పించాలని, కాలనీ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్షుడు ఎంపి పాష, ఉపాధ్యక్షులు వర్కాల శేఖర్, ప్రధాన కార్యదర్శి మానుపాడు జంగయ్య, కోశాధికారి జిల్లెల సుదర్శన్‌రెడ్డి, మ్యాక వెంకటేశ్వరరెడ్డి, పత్యానాయక్, పర్వతాలు, దోనాదుల సత్యం తదితరులు ఉన్నారు.

# టిప్పర్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త):** టిప్పర్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై భరత్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన తిమ్మాని నర్సప్ప (60) ఆదివారం పొలం పనులకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో నర్సప్ప శరీరభాగాలు రెండు ముక్కలుగా రోడ్డుపై పడిపోయి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# నేడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి

**కొడంగల్,ఫిబ్రవరి 18ప్రభాతవార్త**

ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి నిర్వహించనున్న శోభాయాత్రను విజయవంతం చేయాలని హిందువాహిని శాఖ సభ్యులు పిలుపునిచ్చారు.శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం వరకు ప్రధాన రహదారి గుండా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హింధుబంధువులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కెఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు

## కెఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన లేమూరు గ్రామస్తులు

**కందుకూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** కందుకూరు మండలం లేమూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదివారం లేమూరు గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు తుక్కుగూడ గ్రామంలో మాజీ శాసనసభ్యులు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కెఎల్అర్) నివాసానికి తరలివెల్లి కెఎల్‌అర్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, చిగురింత నర్సింహ్మారెడ్డి, క్రిష్ణానాయక్, అఫ్జల్‌బేగ్‌లు, కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో బిఅర్ఎస్ దోపిడిపాలనకు చరమగీతం పాడిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని నేడు తెలంగాణలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలపాలన సాగుతుందని పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలాని కోరారు. ఈ కార్య్కకమంలో రాణాప్రతాప్‌రెడ్డి, కొండా రెడ్డి, అందుగుల సత్యనారాయణ, మదన్‌పాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జగన్, పాండురంగారెడ్డి, బలవంత్‌రెడ్డి, సిద్దేశ్వర్‌గౌడ్, మల్లయ్య, ప్రవీణ్, రఘునందన్, క్రిష్ణ, సాయికిరన్‌గౌడ్ పాల్గొన్నారు.

## గాడిబాయి శివాలయంలో ప్రత్యేక పూజలు



శివసా ్వముల పల్లకి సేవ

**కొడంగల్, ఫిబ్రవరి 18ప్రభాతవార్త**

పట్టణంలోని గాడిబాయి శివాలయంలో ఆదివారం శివస్వాములు ఆలయ భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. గాడిబాయి శివాలయం నుంచి ప్రధాన రహదారిలో ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తు శ్రీమహదేవుని ఆలయానికి ఊరేగింపుగా పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవకు ముందు శివస్వాములు ఖడ్గాలు వేస్తు భక్తి శ్రద్దలతో స్వామివారిని స్మరించుకున్నారు. మహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించకా గాడిబాయి శివాలయానికి చేరుకున్నారు. గాడిబాయి శివాలయంలో శివలింగానికి పంచామృతంతో అభిషే కం, శివాష్టకం, లింగాష్టకం , శివాష్టోత్తర శతనామావళి, శరణగోష దూపం, దీపం, నైవేద్యం సమర్పిస్తు మంగళహరతులు అందించారు. అనంతరం శివస్వాములకు అన్నప్రసాద(బిక్ష)కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కిట్టుస్వామి, గురుస్వామి గడ్డం చంద్రశేఖర్, శివస్వాములు పాల్గొన్నారు.

## మోటారు సైకిళ్లు ఢీకుని...

### ఒకరి పరిస్థితి విషమం... మరొకరికి తీవ్ర గాయాలు

**కందుకూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రెండు మోటారు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒకరి పరిస్తితి విషమం, మరోకరు తీవ్రగాయాలైనాయి. కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిదిలో అదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన స్తానికుల పోలీసుల కథనం ప్రకారం వివారాలు ఈవిదంగా ఉన్నాయి. యాచారం మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన రమేష్ తన మోటారు బైక్‌పైన కందుకూరు మండల కేంద్రంనుండి స్వగ్రామం తాడిపర్తికి వెలుతుండగా కందుకూరు మండల కేంద్రంలో నివాసం ఉండే సుదర్షనాచారి తన మోటారు సైకిల్‌పైన మీర్ఖాన్‌పేట గ్రామంనుండి కందుకూరు మండల కేంద్రానికి వెలుతుండగా తిమ్మాయపల్లి గేటు సమాపంలో వీరు ప్రయానిస్తున్న మోటారు బైకులు ఎదురెదురుగా భలంగా ఢీకొట్టకోవడంతో మోటారు సైకిల్లపైన వెలుతున్న ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. సుదర్షనాచారి తలకు భలమైన గాయం కావడంతోన తీవ్రరక్త శావమైనట్లు అతనిపరిస్తితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. సంఘటన సమాచారంతెలుసుకున్న కందుకూరు పోలీసులు ప్రమాదస్తళానికి చేరుకుని గాయమపడిన వారిని చికిత్స నిమిత్తం హైద్రాబాద్ లోని అసుపత్రికి తరలించి కేసునమొదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు

**టేక్మాల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

మండలంలోని ఆయా గ్రామాల్లో రూ, 16.5 కోట్లతో అభివృద్ధి పను లకు రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ శంకుస్థాపన చేశారు. ఆదివారం టేక్మాల్ సీసీ రోడ్డు 2.5 కోట్లతో పనులను ప్రారంభించారు. తంప్లూర్ నుండి నీలకంఠపల్లి వరకు బిటిరోడ్డు 1, కోటి 60లక్షలు, టేక్మాల్ మోడల్ పాఠశాల అభివృద్ధి పను లకుగాను, 38.5 లక్షలు, టేక్మాల్ కస్తూర్బా పాఠశాల 38.5, టేక్మాల్ ఎల్లంపల్లి నుండి తండ వరకు బిటీ రోడ్డుకు 1 కోటి 62 లక్షలు, కడిల బాయి తండ నుండి హసన్‌మహ్మద్‌పల్లి బిటీ నిర్మాణానికి 2 కోట్ల 67 లక్షలు చంద్రుతండ నుండి వసూరాంతండ వరకు బిటీ రోడ్డు నిర్మాణా నికి 2 కోట్ల 27 లక్షలు, కేవులతండ నుండి బిటీ రోడ్డు నిర్మాణం 2 కోట్ల 17 లక్షలు, శాబద్‌తండ బిటీ రోడ్డు నిర్మాణానికి 1 కోటి 76 లక్షలు, ఎల్లుపేట నుండి దండువాని కుంట 1 కోటి 16 లక్షలు ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి 2.5 కోట్ల నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీఓ అంబదాస్, ఎంపిపి అధ్యక్షులు స్వప్న, జడ్పీటీసీ సరోజ, ఎంపిటీసీ వాణి, పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్, మండల కో ఆప్షన్ మజర్, నాయకులు మాన్ కిషన్, సుధాకర్, పాపయ్య, భూం రెడ్డి, నర్సింహారెడి అశోక్‌రెడ్డి, రవీందర్, అబ్రరాం, బిక్షపతి, ఎంపిటీసీలు అధికారులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా శివాజీ జయంతిని నిర్వహించుకోవాలి : ఎసిపి

**గజ్వేల్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి కోసం సిద్ధమవుతున్న శివాజీ విగ్రహ ప్రాంతం, శ్రీ ఉమామహేశ్వర ఆలయ పరిసరాలను ఆదివారం గజ్వేల్ డివిజన్ ఏసిపి బాలాజీ, సిఐ సైదాలు పరిశీలించారు.

## ప్రభుత్వ సంస్థల నుంచి గ్రాంట్‌లను పొందిన గీతం

గీతం ప్రభుత్వ సంస్థల నుంచి రూ.28.87 కోట్లను పొందడం ద్వారా తమ పరిశోధన ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన వైలురాయిని సాధించింది. అనంతరం గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ పరిశోధనా నైపుణ్యం యొక్క సంస్కృతిని పెంపొందించడంతో గీతం అచంచలమైన నిబద్ధతను కలిగి ఉంది.

# వరి పంటలో పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి

### రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఎడి డాక్టర్ సిహెచ్ దామోదరరాజు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

వరి పంటలో కాండం తొలిచే పురుగు నివారణకు తగు చర్యలు చేపట్టి నివారించుకోవాలని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ సిహెచ్ దామోదరరాజు రైతులకు సూచించారు. యాసంగిలో వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉధృతిని అరికట్టటానికి చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. గత ఏడాదిలో కూడ యాసంగి వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉధృతంగ వ్యాపించినపనపటికీ రైతులు సమర్ధవంతంగ నివారించుకుని మంచి దిగుబడులను సాధించారని అన్నారు.

ఈ సంవత్సరం కూడ యాసంగి ప్రారంభం నుంచే కాండం తొలిచే పురుగు ఉధృతి అధికంగ ఉన్నందున సరైన యాజమాన్య చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. కాండం తొలిచే పురుగును గుర్తించటానికి దీపపు ఎర లేదా సోలార్ దీపపు ఎర కాని, లింగాకర్షణ బుట్టలను అమర్చుకుని రెక్కల పురుగులపై నిఘా పెట్టాలన్నారు. పిలకదశలో ఎకరానికి మూడు లింగాకర్షణ బుట్టలు పెట్టి వారానికి బుట్టకు 25నుంచి 30పురుగులు పడినపుడు తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే నారుమడి దశలో ఈ పురుగు ఆశించినట్లు ఉంటే కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను 600గ్రాములు పిప్రోనిల్ గుళికలు వేసి నివారించుకోవాలని ఆయన సూచించారు. వరి నాటిన 15రోజుల వయసులో పిలకలు వేస్తున్న తరుణంలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి 10కిలోలు, కార్టాపు హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు ఎకరానికి 20నుంచి 25కిలోల ఇసుకలో కలిపి వెదజల్లి నివారించుకోవచ్చన్నారు.

అంతేకాక మొగి పురుగు నివారణకు సిఫారసు చేయబడిన 10జి లేదా సేంద్రీయ గుళికలను యూరియాతో కలిపి వేయటం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని, దీనిని రైతులు గమనించాలని ఆయన సూచించారు.

గత రెండు సంవత్సరాల నుంచి పురుగు ఉధృతి అధికంగ ఆశించిన నష్టపరుస్తున్నందున వరి పంట చిరుపొట్ట దశలో రెక్కల పురుగు ఉధృతి గమనించినట్లైతే కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం ఎస్పీ రెండు గ్రాములు, లీటర్ నీటి చొప్పున ఎకరానికి 400గ్రాములు లేదా క్లోరంతా నిల్రప్రోలు 0.3ఎంఎల్ ఎకరానికి 60మిల్లీలీటర్ల చొప్పున లేదా ఐపోసైక్లోసిరం 0.6ఎంఎల్ 128టీటర్ల చొప్పున పిచికారి చేసి సమర్ధవంతంగ నివారించుకోవచ్చని డాక్టర్ దామోదర్‌రాజు సూచించారు. అవసరమైతే మరిన్ని వివరాలు సమాచారం కోసం సెల్‌నెంబరు 7337399 470కు సంప్రదించవచ్చని ఆయన సూచించారు.



అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటి పోషించిన(ఫైల్ ఫోటో)



ఆక్రమార్కులు మొక్కలు తొలగించి అటవీ భూమిని చదును చేసిన దృశ్యం

# అటవీ భూమి హాంఫట్

**పాపన్నపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** జన జీవన స్రవంతిల అడవులకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవుల పెంపకం ఒకరు హరితహారం పథకాన్ని అమలు చేసి హరిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు 8 సంవత్సరాలుగా 5 విడతలుగా హరితహారం కార్యక్ర మాన్ని చేపట్టి లక్షలు వెచ్చించి లక్షలాది మొక్కలు నాటి హరిత విప్లవానికి ప్రభుత్వాలు పాకులాడుతుంటే అక్రమార్కులు మాత్రం ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు పాల్పడుతున్నారు.

ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... ప్రభుత్వం మొక్కలు నాటుతుంటే అక్రమా ర్కులు నాటిన మొక్కలను తొలగించి యధేశ్చగా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారని చెప్పడం అతిశయోక్తి కాదు. అక్రమార్కులను అడ్డుకునేందుకు యత్నిస్తున్న అటవీ శాఖ అధికారులను అక్రమార్కులు భయబ్రాంతులకు గురిచేస్తుండటం, ఉన్న తాధికారుల నుంచి భద్రతకు రక్షణ కరువవడంతో తమదేం పోయిందని సదరు అధికారులు వెనుకంజ వేస్తున్నారు.

**పోడు భూములతో అడవుల ఆక్రమణ...**

పోడు భూముల సమస్యతో అడవులు ఆక్రమణకు నెలవుగా మారాయి. ప్రభుత్వం పోడుభూముల రైతులకు భూమి హక్కు కల్పిస్తామని ప్రకటించడంతో ఆశావహుల కన్ను అటవీ భూములపై పడింది. పోడు భూములకు పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో వందలాది ఎకరాల్లో పెంచుకున్న మొక్కలను, చెట్లను తొలగించి సదరు భూమిని యదేశ్చగా చదును చేసుకుంటూ ఆక్రమణకు పాల్పడుతున్నారు. మండలపరిధిలోని కంపార్ట్‌మెంట్ 70 లో 50 హెక్టార్ల అటవీ భూమిని అక్రమార్కులు మొక్కలు తొలగించి మరీ చదును చేస్తుండటంతో అడ్డుకునేందుకు వచ్చిన అటవీ శాఖ అధికారులపై అక్రమార్కులు దాడులు చేసిన ఉందంతాలు ఉన్నాయి. 1999–2020 సంవత్సరంలో కంపార్ట్‌మెంట్ 70 లో నీలగిరి మొక్కలను నాటగా 2022లో నీలగిరి మొక్కలు పెరిగిపోవడంతో చెట్లను తొలగించి అదే తరుణంలో తిరిగి మిశ్రమ మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకున్నారు. పోడు భూములలో దశాబ్దాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగి స్తున్న రైతులకు పోడు భూములపై హక్కు కల్పిం చాలన్న లక్ష్యంతో గిరిజనులు 25 ఏళ్లు గిరిజనేతర కుటుంబాలకు 75 ఏళ్లేగా వ్యవసాయంచేస్తూ జీవనం సాగిస్తున్న కుటుంబాలకు కల్పించేందుకు వినతి పత్రాలు తీసుకుని క్షేత్ర స్థాయిలో అటవీ శాఖ అధికారులు శాటిలైట్ ద్వార జీపిఎస్ సర్వే నిర్వహించి టైం లైన్ మ్యాప్ ద్వార వారు ఎన్ని సంవత్సరాలుగా సాగులో ఉన్నారో గుర్తించి ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు సిద్దం చేయాల్సి ఉంటుంది. అయితే సదరు నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ కొందరు అక్రమార్కులు రెచ్చిపోయి అటవీ భూములను దక్కించుకునేం దుకు అడ్డగోలుగా అటవీ భూములలో నాటిన మొక్కలను తొలగించి రాత్రుల్లో చదును చేసుకునే యత్నంలో పడ్డారు.

**అరికట్టేందుకు వెళితే దాడులు...**

మండలంలోని నమపూర్, చత్రియల్‌తండా, అమీరియా తండా, అన్నారం, అబ్దుల్లాపూర్ నాగ్సన్‌పల్లి తదితర గ్రామాల పరిధిలోని అటవీ భూములలో అక్రమార్కులు కబ్జా చేస్తున్నట్లు తెలుసుకుని అడ్డుకునేందుకు వెళ్లిన అటవీశాఖ అధికారులపై దాడులు చేసి భయబ్రాంతులకు గురిచేశారు.

**కేసులు హై...చర్యలు నై...**

చిన్నపాటి మొక్కలను తొలగిస్తే రాద్దాంతం చేస్తూ కేసులు, జరిమానాలు విధించే అధికారులు 50 హెక్టార్లలో నాటిన మొక్కలను తొలగించి భూమిని ఆక్రమిస్తున్న అక్రమార్కులపై అటవీశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం విస్మయాన్ని కగ్గిస్తోంది. గతంలో కంపార్ట్‌మెంట్ 70లో అక్రమర్కులు చొరబడి ట్రాక్టర్లతో మొక్కలను తొలగిస్తే వారిపై నామాత్రంగా కేసులు నమోదు చేశారు కాని సదరు అక్రమార్కులపై ఎలాంటి చర్యలు లేకుండా పోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతూ అటవీ భూమిని యదేశ్చగా కబ్జా చేస్తూ పోతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి అటవీ భూములను అక్రమార్కుల నుంచి రక్షించాలని ప్రజలు వినతి చేస్తున్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### తపస్ రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కావస్తున్నా నేటివరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎలాంటి కృషి చేయడం లేదని తక్షణమే ఆ దిశగా ప్రయత్నం చేసి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగోజి జనార్ధన్ కోరారు. జిల్లా కేంద్రంలోని శిశు మందిర్‌లో ఆదివారం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన తపస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఇప్పటి వరకు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదన్నారు. 317 బాధితులు ప్రతి రోజూ నరక యాతన అనుభవిస్తున్నారని వారి సమస్యలు పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి ప్రయత్నం చేయడం లేదన్నారు. వచ్చే నెల నుంచి పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుల స్థానంలో వారిని స్థానిక జిల్లాలకు తీసుకురావడానికి వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. బదిలీలు, పదోన్నతులు లేక ఉపాధ్యాయులు తీవ్ర నిరాశలో ఉన్నారని..ఉద్యోగ జీవితంలో ఒక్క పదోన్నతీ లేక పదవి విరమణ చేయాల్సి న పరిస్థితి ఉపాధ్యాయులను మనోవేదనకు గురిచేస్తుందని వెంటనే బదిలీలు, పదోన్నతుల కల్పనకు కృషిచేసి ఉపాధ్యాయులు సంతోషంగా పదవీ విరమణ చేసే పరిస్థితులు కల్పించాలన్నారు. నెల రోజుల్లో పిఆర్‌సి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి మూడు నెలలైనా స్పందన లేదన్నారు. రెండేళ్లు పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ పేరుతో సమస్యలను దాటవేయడం సరికాదన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ఉద్యోగ, ఉపాధ్యా యుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు పబ్బతి శ్రీనాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల మురళి, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జనార్ధన్

## నేటి నుంచి శ్రీలక్ష్మీవెంటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి పోమాల్ పల్లి రెండు గ్రామాలకు సంబంధించి శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు కాంగ్రెస్ నాయకులు పల్లెఆనంద్‌కుమార్ తెలిపారు. ఆదివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జాతరకు సంబంధించిన గోడపత్రికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోమాలపల్లి సర్పంచ్ కృష్ణయ్య ఉపసర్పంచ్ రమేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేశం గ్రామాల అధ్యక్షులు దర్శన్ మహేష్ గ్రామ పెద్దలు శేఖర్‌రెడ్డి పసుల లింగం తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందజేత

**కేశంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన అబ్బీ బిక్షపతి కూతురు వివాహానికి పదివేల రూపాయలను ఆర్థిక సాయంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కందాడ యాదయ్య లక్ష్మీనారాయణ బాల్‌రెడ్డి శ్రీను నర్సింలు మల్లేష్ పాల్గొన్నారు.





అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న రాములునాయక్, అరుణ్‌కుమార్

## రాజ్యాంగంతోనే బహుజనుల జీవితాల్లో వెలుగులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతోనే అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో మార్పు వచ్చిందని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ గోర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బానోత్ రాములునాయక్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల లోకి తీసుకువెళ్లడానికి 149వ వారం నిత్యపూల మాళ కార్య క్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ మీసాల అరుణ్‌కుమార్ ఆధ్వర య్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోర్ సంఘం అధ్యక్షులు రాములునాయక్, కోశాధికారి బానోత్ సంతోష్‌కుమార్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పి ంచారు. ఫిబ్రవరి 15న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా పూల మాళ వేసి నివాళులు అర్పించారు. అరున్‌కుమార్ మాట్లాడుతూ అంబే ద్కర్ జీవితం ఆదర్శప్రాయమని కొనియాడుతూ సేవాలాల్ మహా రాజ్ జీవిత చరిత్రను తెలియజేశారు. ఈసందర్భంగా రాజ్యాం గపీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, నాయకులు కె.నర్సింగ్‌రావు, రాజేశ్‌కుమార్, గణేశ్‌గౌడ్, నారాయణ, సత్యం, వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు, ఉపేందర్, విష్ణు, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్లాస్టిక్ నియంత్రణ. మహిళల ఆరోగ్యంపై జిల్లా అదనపు కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో లో ఈనెల 16,17వ తేదీలలో కేంద్ర తాగునీరు, పారిశుధ్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జల జీవన్ అండ్ స్వచ్ఛ భారత్ మిషన్(గ్రామీణ) కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన జాతీయ స్థాయి కార్యశాలలో రాష్ట్రం నుంచి సిద్దిపేట జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో వినూత్నంగా అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమా లను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టీల్ బ్యాంకు, మహిళల రుతు చక్ర నిర్వహణ అమలు చేస్తున్న రుతు ప్రేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు జరుగుతుందో వివరించారు. స్టీల్ బ్యాంకుతో గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయవచ్చునని..జిల్లాలో మహిళల ఆరోగ్యంపట్ల రుతు ప్రేమ కార్య క్రమాల ద్వారా రుతు సరి ప్యాడ్స్ వినియోగం తగ్గించి ఎనుస్త్రుల్ కప్పుల వినియోగాన్ని పెంచుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాలతో జిల్లాలోని గ్రామాలు సంపూర్ణ పారిశుధ్య, అరోగ్య గ్రామాలుగా రూపుదిద్దుకుం టున్నాయని వివరించారు. జిల్లాలోని గ్రామాల ప్రజాప్రతిని ధులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాలు, యువత, విద్యార్థుల సహాయంతో అన్ని శాఖలను సమన్వయంగా చేసుకొని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖ ద్వారా ఈ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. రెండు రోజుల జాతీయస్థాయి కార్యశాలలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, అన్ని రాష్ట్రాల నుంచి రాష్ట్రస్థాయి కమిషనర్లు, ఎంపిక చేయబడిన జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## జోరుగా అక్రమ మట్టి దందా..

### పట్టించుకోని అధికారులు..రెచ్చిపోతున్న మాఫియాదారులు

**బెజ్జంకి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మండలంలో మట్టి మాఫియా మూడు పువ్వులు అరుకాయులుగా విరాజిల్లుతూ మట్టి మాఫియాదారులకు కాసుల వర్షం కురిపిస్తుంది. మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వెంచర్ల భూములను చదును చేసేందుకు టిప్పర్ల సహాయంతో మట్టిని తరలిస్తూ అక్రమ రవాణా దారులు అందినకాడికి దండుకుంటున్నారు. రైతుల పొలాల నుంచి మట్టిని తీస్తూ రైతులకు నయానో భయానో ముట్టచెప్పి రియల్టరు వద్ద వెలల్లో వసూలు చేసుకుంటున్నారు. పది రోజులుగా మండలంలోని లక్ష్మీపూర్ నుంచి తోటపల్లి, గాగిగాల్లాపూర్ గ్రామాల్లో వెలసిన వెంచర్లకు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అదివారం అధికారులు ఎవరూ విధుల్లో ఉండరనే ధీమా అపేవారెవరు లేరన్న ధైర్యంతో మండలంలోని తలార్వానిపల్లే, లక్ష్మీపూర్ గ్రామాల నుంచి పదికి పైగా టిప్పర్ల సహాయంతో అక్రమంగా మట్టిని తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లన్న ఆలయం

**కొమురవెల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** భక్తుల పాలిట కొంగు బంగారంగా వెలసిల్లుతున్న శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి 5వ ఆదివారం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరా ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి శనివారం ఉదయంనుంచే భక్తులకు మల్లన్న సన్నిధికి చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున కోనేటిలో పవిత్ర స్నానం ఆచరించి స్వామి వారి దర్శనానికి బారులుతీరారు. స్వామివారిని దర్శించుకొని తమ కోరికలు తీర్చాలని వేడుకున్నారు. పట్నాలువేసి మొక్కులు చెల్లించుకున్నారు. గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అలయ ఈవో బాలాజీ, ఆలయ పునరుద్దరణ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి ఏఈవో బుద్ధి శ్రీనివాస్ అధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేశారు. అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి అధ్వర్యంలో హుస్నాబాద్ ఏసీపీ సతీష్, చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజులు బందోబస్తున్న ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

## ఘనంగా సేయింట్ గ్రి గోరియస్ బాలాగ్రామ్ వార్షికోత్సవం

**యాచారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** యాచారం మండలపరిధిలోని తక్కళ్లపల్లి తండా గ్రామపంచాయతీలోని సాగర్ రోడ్డు పక్కన ఉన్న సేయింట్ గ్రి గోరియస్ బాలాగ్రామ్ వార్షికోత్స వం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థకు ప్రభుత్వం తరపున అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. నిరుపేద అనాధ బాలలకోసం సంస్థ పని చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యమ్రంలో పాస్టర్స్ ఎంపిడివో నరేందర్‌రెడ్డి సీఐ శంకర్ కుమార్ మాజీ ఎంపిపిలు రాచర్ల వెంకటేశ్వర్లు జ్యోతి సర్పంచులు సంతోష ఎంపిటిసిలు లక్ష్మీపతి గౌడ్ జోతి అరవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి